COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 2 జనవరి, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : విద్యుత్ వినియోగదార్లపై అభివృద్ధి చార్జీల పెంపును ఉపసంహరించాలని కోరుతూ...**

**అయ్యా!**

రాష్ట్రంలో కొత్త విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వ్యవసాయ, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదార్లకు అభివృద్ధి చార్జీల పెంపుదల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికే 2022-23 టారిఫ్, ట్రూ అప్ చార్జీలు వంటి అదనపు భారాల ప్రతిపాదనలు ఏపిఇఆర్‌సి ఎదుట పెండింగ్‌లో ఉండగానే అభివృద్ధి ఛార్జీల పేరిట ప్రజలపై అదనపు భారం వేయడం ప్రభుత్వానికి తగదు. ప్రధానంగా గృహ వినియోగదార్లకు, చిరు వ్యాపారులకూ కష్టమవుతుంది. అభివృద్ధి ఛార్జీల పెంపు అక్కడితో ఆగదు. పాత కనెక్షన్స్‌కు కూడా అదనపు లోడ్ వాడిన మేరకు పెంచిన ఛార్జీలు, అదనపు వినియోగ డిపాజిట్లు చెల్లించాలని డిస్కాము అధికార్లు డిమాండ్ చేస్తున్నారు. దశలవారీ వీటిని అమలు చేస్తూ వినియోగదారులందరిపైనా అభివృద్ధి, ఛార్జీలు మోపుతున్నారు.

కరోనా, ఆర్థిక మాంద్యంతోపాటు ఉపాధి తగ్గిన నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సమయంలో ప్రజలకు ఊరట కలిగించడం పోయి కొత్త విద్యుత్ భారాలు వేయడం సబబు కాదు. కావున మీరు జోక్యం చేసుకొని అభివృద్ధి ఛార్జీల పెంపుదలను ఉపసంహరించుకునేలా డిస్కాములను ఆదేశించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి